# పాండురంగ అష్టకం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



# పాండురంగ అష్టకం

మహాయోగపీఠే తటే భీమరథ్యా
వరం పుణ్డరీకాయ దాతుం మునీన్ద్రైః ।
సమాగత్య నిష్ఠన్తమానందకందం
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౧॥

తటిద్వాససం నీలమేఘావభాసం
రమామందిరం సుందరం చిత్ప్రకాశమ్ ।
వరం త్విష్టకాయాం సమన్యస్తపాదం
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౨॥

ప్రమాణం భవాబ్ధేరిదం మామకానాం
నితమ్బః కరాభ్యాం ధృతో యేన తస్మాత్ ।
విధాతుర్వసత్యై ధృతో నాభికోశః
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౩॥

స్ఫురత్కౌస్తుభాలఙ్కృతం కణ్ఠదేశే
శ్రియా జుష్టకేయూరకం శ్రీనివాసమ్ ।
శివం శాంతమీడ్యం వరం లోకపాలం

పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౪॥

శరచ్చంద్రబింబాననం చారుహాసం
లసత్కుణ్డలాక్రాంతగణ్డస్థలాంతమ్ ।
జపారాగబింబాధరం కఞ్జనేత్రం
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్॥ ౫॥

కిరీటోజ్జ్వలత్సర్వదిక్ప్రాంతభాగం
సురైరర్చితం దివ్యరత్నైరనర్ఘైః ।
త్రిభఙ్గాకృతిం బర్హమాల్యావతంసం
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్॥ ౬॥

విభుం వేణునాదం చరంతం దురంతం
స్వయం లీలయా గోపవేషం దధానమ్ ।
గవాం బృన్దకానన్దదం చారుహాసం
పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౭॥

అజం రుక్మిణీప్రాణసఞ్జీవనం తం
పరం ధామ కైవల్యమేకం తురీయమ్ ।
ప్రసన్నం ప్రపన్నార్తిహం దేవదేవం

పరబ్రహ్మలిఙ్గం భజే పాణ్డురఙ్గమ్ ॥ ౮॥

స్తవం పాణ్డురంగస్య వై పుణ్యదం యే
పఠన్త్యేకచిత్తేన భక్త్యా చ నిత్యమ్ ।
భవాంభోనిధిం తే వితీర్త్వాన్తకాలే
హరేరాలయం శాశ్వతం ప్రాప్నువన్తి ॥

॥ ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యస్య
శ్రీగోవిన్దభగవత్పూజ్యపాదశిష్యస్య
శ్రీమచ్ఛఙ్కరభగవతః కృతౌ
పాణ్డురఙ్గాష్టకం సమ్పూర్ణమ్ ॥

# మధురాష్టకం

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



అధరం మధురం వదనం మధురం

నయనం మధురం హసితం మధురమ్ |

హృదయం మధురం గమనం మధురం

మధురాధిపతేరఖిలం మధురమ్ || ౧ ||

వచనం మధురం చరితం మధురం

వసనం మధురం వలితం మధురమ్ |

చలితం మధురం భ్రమితం మధురం

మధురాధిపతేరఖిలం మధురమ్ || ౨ ||

వేణుర్మ్మధురో రేణుర్మ్మధురః

పాణిర్మ్మధురః పాదౌ మధురౌ |

నృత్యం మధురం సఖ్యం మధురం

మధురాధిపతేరఖిలం మధురమ్ || ౩ ||

గీతం మధురం పీతం మధురం

భుక్తం మధురం సుప్తం మధురమ్ |

రూపం మధురం తిలకం మధురం

మధురాధిపతేరఖిలం మధురమ్ || ౪ ||

కరణం మధురం తరణం మధురం
హరణం మధురం స్మరణం మధురమ్ |
వమితం మధురం శమితం మధురం
మధురాధిపతేరఖిలం మధురమ్ || ౫ ||

గుంజా మధురా మాలా మధురా
యమునా మధురా వీచీ మధురా |
సలిలం మధురం కమలం మధురం
మధురాధిపతేరఖిలం మధురమ్ || ౬ ||

గోపీ మధురా లీలా మధురా
యుక్తం మధురం ముక్తం మధురమ్ |
దృష్టం మధురం శిష్టం మధురం
మధురాధిపతేరఖిలం మధురమ్ || ౭ ||

గోపా మధురా గావో మధురా
యష్టిర్మధురా సృష్టిర్మధురా |
దలితం మధురం ఫలితం మధురం
మధురాధిపతేరఖిలం మధురమ్ || ౮ ||

# గ్రహ శాంతి పరిహారాలు

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్
Regd. 192/2019

గ్రహాలకు సంబంధించిన వారం నాడు, మూట గట్టిన నవధాన్యాలు వేపచెట్టుకి కట్టాలి.

ఆ గ్రహానికి సంబంధించిన ధాన్యం నానబెట్టి ఆవుకు పెట్టాలి.

గ్రహాలు – వివరాలు

1. సూర్యుడు - ఆదివారం

ధాన్యం : గోధుమలు

పుష్పం : తామర

వస్త్రం : ఎర్రని రంగు గల వస్త్రం

జాతి రాయి : కెంపు

2. చంద్రుడు - సోమవారం

ధాన్యం : బియ్యం / వడ్లు

పుష్పం : తెల్లని తామర

వస్త్రం : తెల్లని వస్త్రం

జాతి రత్నం : ముత్యం

నైవేద్యం : పెరుగన్నం

3. కుజుడు - మంగళవారం

ధాన్యం : కందిపప్పు

పుష్పం : సంపంగి మరియు తామర

వస్త్రం : ఎరుపు రంగు వస్త్రం

జాతి రత్నం : ఎర్రని పగడం

నైవేద్యం : కందిపప్పు తో కూడిన అన్నం

4. బుధుడు - బుధవారం

ధాన్యం : పచ్చ పెసర పప్పు

వస్త్రం : పచ్చని రంగు వస్త్రం

జాతి రత్నం : పచ్చ

నైవేద్యం : పెసరపప్పు తో కూడిన అన్నం

5. గురు - గురువారం

ధాన్యం : వేరుసెనగ పప్పు

పుష్పం : మల్లె

వస్త్రం : బంగారు రంగు వస్త్రం

జాతి రత్నం : పుష్య రాగం

నైవేద్యం : సెనగపప్పు తో కూడిన అన్నం

6. శుక్రుడు - శుక్రవారం

ధాన్యం : చిక్కుడు గింజలు

పుష్పం : తెల్లని తామర

వస్త్రం : తెల్లని వస్త్రం

జాతి రత్నం : వజ్రం

నైవేద్యం : చుక్కుడు గింజల తో కూడిన అన్నం

7. శని - శనివారం

ధాన్యం : నల్ల నువ్వులు

వస్త్రం : నల్లని వస్త్రం

జాతి రత్నం : నీలం

నైవేద్యం : నల్లని నువ్వులు కలిపిన అన్నం

8. రాహువు - శుక్రవారం

ధాన్యం : మినుగులు

పుష్పం : అడవి మందారం

జాతిరత్నం : గోమేధుకం

వస్త్రం : నల్లటి వస్త్రం

నైవేద్యం : మినుగులతో కూడిన అన్నం

9. కేతువు - మంగళవారం

ధాన్యం : ఉలవలు

పుష్పం : ఎర్రని కలువ

వస్త్రం : రంగురంగుల వస్త్రం

జాతి రత్నం : వైడుర్యం

నైవేద్యం : ఉలవల అన్నం

## సాయి బాబా దత్తావతరమేనా ?

**సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్**

Regd. 192/2019



సాయి బాబా దత్తావతరమేనా ?

ఈ మధ్య శ్రీ షిరిడీ సాయి బాబా వారిని దూషిస్తూ, ద్వేషిస్తున్న పోస్టు కనిపిస్తున్నాయి ...

సాయి బాబా అసలు దత్తావతారం కాదనీ,
సాయి బాబా వల్ల సనాతన ధర్మానికి హాని జరుగుతోందనీ,
సాయి నామం ప్రక్కన రామ నామం కలపడం తప్పనీ,
సాయి బాబాను పూజించేబదులు మన ఋషులను, గురువులను పూజించడం మేలనీ,
సాయి బాబా అసలు లేరనీ కేవలం బ్రిటిషు వాళ్ళు సృష్టించిన పాత్ర మాత్రమే అనీ,
ప్రధానంగా కనిపించే అంశాలు ...

ఇలాంటివి కనిపించినప్పుడల్లా సాయి భక్తులు వారితో వాదనలకు దిగడం, అది తీవ్రరూపం దాల్చి వ్యక్తిగత దూషణకు దారితీయడం సర్వసాధరణమయిపోయింది ...

వీటికి సమాధానాలు తెల్సుకోవడానికి ముందు కొన్ని విషయాలు తెలియాలి ...

1. కలియుగంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ప్రధమ అవతారంగా కీర్తించబడే శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి వారు, షిరిడీ లో సాయి బాబా గా అవతరిస్తానని చెప్పారు ... ఇది శ్రీ పాద శ్రీ వల్లభ చరితామృతంలో ఉన్నది ...
(ఒకవేళ ఇదంతా కల్పితమే అనుకుందాం ప్రస్తుతానికి )

2. అక్కల్ కోటలో అవతరించిన దత్తాత్రేయ అవతారం శ్రీ స్వామి సమర్ధులు, తమ తదుపరి అవతారంగా షిరిడీలో సాయి బాబాగా అవతరిస్తామని చెప్పారు ... శ్రీ స్వామి సమర్ధుల చరిత్రలో ఉన్నది ... (ఒకవేళ ఇదంతా కల్పితమే అనుకుందాం ప్రస్తుతానికి )

**3. సాక్షాత్తూ శ్రీ దత్తావతరులుగా ప్రసిద్ధిగాంచిన సద్గురువులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ వాసుదేవానంద సరస్వతీ మహాస్వాములు షిరిడీ శ్రీ సాయి బాబా గురించి ఇలా అన్నారు ...**
**సన్యసించిన వారు భగవంతునికీ, తల్లికీ తప్పా వేరెవరికీ నమస్కరించరని కానీ సాయి బాబా దత్తాత్రేయ స్వామి వారు కనుక నమస్కరించాలనీ చెప్పి, తమను( వాసుదేవనందుల వారిని) మరువవద్దనీ, తమకు సోదరులతో సమానం అని చెప్పి, భక్తితో నమస్కరించి ఒక కొబ్బరికాయను కూడా పంపారు ... సాయి బాబా సాక్షాత్తూ దత్త స్వరూపాలని రూడీ చేసారు ...**
**(ఒకవేళ ఇదంతా కూడా కల్పితమే అనుకుందాం ప్రస్తుతానికి )**

**4. బాలా ఉపాసకులు బ్రహ్మశ్రీ తాడేపల్లి రాఘువ నారాయణ శాస్త్రి గారు, సాయి బాబా ఆలయ నిర్మాణానికి ముహూర్తము, శంకుస్థాపన, విగ్రహ ప్రతిష్ట చేసారు ... మరి బాలా ఉపాసకులకే తెలియదా )**

**5. శ్రీ దత్త పీటం వ్యవస్థాపకులు శ్రీ గణపతి సచ్చితానంద స్వామి వారు సాయి బాబాను దత్తాత్రేయ అవతారం అంటుంటారు ... మరి స్వామి వారు సాయి బాబాను దత్తావతారం అని ఎందుకు అంటున్నారు ... ( స్వామి వారికి తెలియదా )**

**6. ఇక మన ప్రముఖ ప్రవచన కర్తలైన బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారు, బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు ఇప్పటికే ఎన్నో సార్లు షిరిడీ సాయి బాబా గారి గురించి, సాయి సచ్చరిత్ర గురించీ ప్రవచనాలు చేసారు ... వారు ఎందుకు ప్రవచనాలు చేసినట్లు ? వారిని భయపెట్టో, డబ్బుల కోసమో ప్రవచనాలు చేస్తారని అనుకుంటున్నారా ? ఏదీ నయానో భయానో వారి చేత**

అన్యమతాల గురించి ప్రవచనాలు చేయించండీ ... వారలా ఎన్నటికీ చేయరు ... వారి నోట సరస్వతి పలుకుతుంది, వారు సాయి బాబాను పూజించవచ్చు అనే చెప్పారు ...

పైన పేర్కొనిన వారెవరూ సామాన్యులు కారు కదా,
కనుక సాయి బాబా నిస్సందేహంగా దత్తాత్రేయ స్వరూపులే ...

ఇక పైన అనుకున్న అంశాల గురించి చెప్పుకుందాం ...

సాయి బాబా వల్ల సనాతన ధర్మానికి ఏ విధంగా హాని జరుగుతోందసలు ...

సాయి బాబా శరీరధారులై ఉండగా ఆయనను దర్శించడానికి వచ్చే వారికి గురు చరిత్ర, భావార్ధ దీపిక, ఏకనాథ భాగవతము, జ్ఞానేశ్వరీ, రామాయణము, విష్ణు సహస్ర నామము వంటివి చదవమని చెప్పేవారు ... కొందరి భక్తుల చేత నిత్య పారాయణాలు, సత్సంగాలు చేయించేవారు ... ఇవి సనాతన ధర్మానికి హాని కలిగిస్తున్నాయా ?

సాయి బాబా వారు నివసించే ద్వారకామాయిలో గంటలు మ్రోగించడం, దీపాలు వెలిగించడం, తులసీ బృందావనము, శంఖము పూరించడం, నిత్యాగ్ని హోత్రము, అన్న సంతర్పణ, విభూతి ధారణ వంటివి పాటించేవారు, ఇవి సనాతన ధర్మానికి వ్యతిరేకమా ?

సాయి బాబా వారు పాండురంగని ఆలయము, లక్ష్మీ మందిరము, శివ, పార్వతీ, శని, గణేశ, మారుతీ అనేక జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను పునరుద్ధరించారు ... ఇవి సనాతన ధర్మానికి హాని కలిగిస్తున్నాయా ? సాయి బాబా శ్రీ రామనవమి, హోళికా పూర్ణిమ, గురు పూర్ణిమ, వినాయక చవితి, దసరా, గోపాల కాలోత్సవం, కాలా హండీ వంటి పండుగలు వైభవంగా జరిపించేవారు ... ఇవి సనాతన ధర్మానికి వ్యతిరేకమా ?

ముఖ్యంగా శ్రీ రామ నవమి సమయంలో రామాయణం సప్తాహ పారాయణ చేయించేవారు, రామ జన్మోత్సవం, రామ నామ సంకీర్తనం చేయించేవారు, పానకం, వడపప్పు, మజ్జిగ నైవేద్యం పెట్టించి అందరికీ పంచేవారు ... రాముని పాటలు పాడేవారు ... ఇవన్నీ సనాతన ధర్మానికి వ్యతిరేకమా ?

కొందరు భక్తులకు సాయి బాబాలో శ్రీ రామ సాక్షాత్కారం కలిగేది అందుకే సాయి బాబాను, సాయి రామ అని పిలుచుకునేవారు, కోలుచుకునేవారు ... అది వారి భక్తికి తార్కాణం ఇందులో తప్పేంటి ?

గురు పూర్ణిమ రోజున సాయి బాబాను ఎందుకు పూజించడం అంతకంటే మన ఋషులను, గురువులను పూజించాలి అంటుంటారు ... షిరిడీ లోని సాయి భక్తులకు గురు పూర్ణిమ మహోత్సావం ఆదేశించిందే శ్రీ సాయి బాబా వారు ... అంతకు ముందు షిరిడీలో గురు పూర్ణిమ నాడు ఎవరూ పండుగ చేసుకునేవారు కాదు ... ఆ సమయంలో గురుపే పునాది వారు అని గురు ప్రాశస్త్యం వివరించి చెప్పిన తరువాత సాయి భక్తులు, సాయిలోనే వ్యాస భగవానుని దర్శించి గురు పూర్ణిమ జరుపుతున్నారు ... మన పీటాలలో కూడా గురు పూర్ణిమ రోజున కేవలం వ్యాస భగవానుని మాత్రమే గాక తమ గురు పరంపరను పూజించడం చూస్తూనే ఉన్నాం ... ఇందులో దోషమేముంది ...

సాయి బాబా అనే పాత్రను బ్రిటిషు వాళ్ళు సృష్టించి ఏమి సాధించాలి అనుకుని ఉంటారు ... వాళ్ళే అలా అనుకుని ఉంటే సాయి సచ్చరిత్ర కల్పితం అయ్యుండాలి కదా, అలాంటి కల్పిత కథలో జీసస్ గురించి వ్రాసి అందరినీ క్రైస్తవులుగా మార్చాలి అనుకుంటారు ... పోనీ అందరినీ ముస్లింలుగా మార్చాలి అనుకుంటే కూడా అందుకు

అనుగుణంగా రాయాలి కానీ సాయి సచ్చరిత్ర అలాంటివేవీ ఎక్కడా కనిపించవు ... కనుక సాయి బాబా పథకం ప్రకారం సృష్టించ బడిన పాత్ర కానే కాదు ...

సాయి బాబా ముస్లిం అనీ, సనాతన ధర్మ వ్యతిరేకి అనీ అంటుంటారు కదా, అలాంటప్పుడు ఆయనను నమ్మి వచ్చిన భక్తులను ఎంత తేలికగా ముస్లింలుగా మార్చి ఉండచ్చు ... అలాంటివేవైనా చేసారా ... లేదే ... ఆయన మెప్పు కోరి ఎవడో ఒక మూర్ఖుడు మతం మారి ఆయనకు కనిపిస్తే వాడి చెంప పగలగొట్టి, నీ తండ్రిని ఎలా మార్చుకుంటావ్ అని హెచ్చరించి తిరిగి సనాతన ధర్మంలోకి మార్చారు ...

సాయి బాబా స్వాతంత్ర్య పోరాటంలో ఎందుకు పాల్గొనలేదు, ఆయనే దేవుడైతే స్వాతంత్ర్యం ఎందుకు తీసుకురాలేదు అంటుంటారు కొందరు ... సాయి బాబా అవతరించింది అందుకు కాదు, మన మెప్పుకోసం భగవంతుడు ఏదీ చేయడు, కాలగతిని, కర్మలను అనుసరించి ఏది ఎలా జరగాలో అలానే జరుగుతుంది ... ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి, మన ఆలయాలను కూల్చేసి వేరే మతాల వారు వాళ్ళ నిర్మాణాలు చేస్తుంటే ఏ దేవుడూ ఎందుకు స్పందించలేదు, అలా స్పందించని కారణంగా ఆ ఆలయాలలో భగవంతుడు లేడనా ? ఉన్నాడు, ఉంటాడు కానీ ఆలయాలను రక్షించుకోవలసినది భక్తులే, నేటికీ ఇలాంటివి జరుగుతున్నా ఎంత మంది స్పందిస్తున్నారు ... మన దేశం మీద ధర్మం మీద కొన్ని వందల సంవత్సరాలుగా దాడులు జరుగుతూనే ఉన్నాయి సమయం వచ్చినపుడు భగవంతుడే ఏదో ఒక రూపంలో వచ్చి భక్తులను రక్షిస్తాడు, ధర్మాన్ని కాపాడతాడు ...
సాయి బాబా మాంసం తినేవారు, అల్లాహ్ మాలిక్ అనేవారు అని కొందరు ఆక్షేపిస్తుంటారు ... నిజమే ఆయన మాంసం తినేవారు, సర్వ భక్షణ చేసే అగ్ని దేవుని వంటి వారు అని తెల్పడానికే ఆయన నిత్యాగ్నిహోత్రం వెలిగించి ఉంచేవారు, మాంస భక్షణ ఆయన పవిత్రను ఏమాత్రం తగ్గించదు ... ఆది శంకరులు ఒకసారి భిక్షకు

వెళ్ళినప్పుడు ఒకరు కల్లు పోస్తారు, ఆయన అది స్వీకరించడం చుసిన కొందరు శిష్యులు వారు కూడా కల్లు తగవచ్చని ఆనందించి అలా చేస్తారు ... మరునాడు ఒకడు సల సలా కాగే సీసం పోస్తాడు, ఆది శంకరులు సీసం తాగుతారు, కానీ అది ఏ శిష్యుడూ అనుసరించలేదు ... కల్లు తాగడం వలన ఆది శంకరుల పవిత్రత ఏమైనా దెబ్బతిన్నదా ? కన్నప్ప పెట్టిన మాంసం తిన్న శ్రీ కాళహస్తీశ్వరుని పవిత్రత తగ్గిందా ? ఇవేవీ దేవతల పవిత్రతను తగ్గించలేవు ...

ఇక అల్లాహ్ మాలిక్, సబ్ కా మాలిక్ ఏక్ అనేవారు, వీటిని బట్టి ఆయన కేవలం అల్లాః మాత్రమే భగవంతుడు అని నమ్మి ఉంటే, సనాతన ధర్మంలో చెప్పినవేవీ పాటించేవారు కాదు, ఆయనను ఆశ్రయించిన వారిని కూడా పాటించనిచ్చేవారూ కాదు ... మత మార్పిడులు ఎంతో సులభంగా చేసుండేవారు ... కానీ ఆయన అవతార విశిష్టతే బాహ్యాభ్యంతరాలను అధిగమించి ఆశ్రయించే భక్తులను తరిమ్పజేయడం ...

మరొక ప్రధాన విషయం చర్చినడానికి ముందు ఒక చిన్న ఉదాహరణ చెప్పుకుందాం ... అదేంటంటే, ఒకడు ఏదో దొంగతనం చేసి పారిపోతుంటే జనం వాడ్ని పట్టుకున్నారు, ఆ దొంగను సరాసరి వాడి తండ్రి దగ్గరకు తీసుకెళ్ళి, ఆ తండ్రిని కొట్టడం మొదలుపెట్టారు, ఇది సరైన శిక్షేనా ? కానే కాదు, ఎవరు తప్పు చేస్తే వాడినే కొట్టాలి , తండ్రి సరిగ్గా పెంచలేదు అంటారేమో, ఎంత చెప్పినా వినని కొడుకును తండ్రి మాత్రం ఏంచేయగలడు ... అలానే ఎవరో కొందరు సాయి బాబా పాదాల దగ్గర శివుడు, వినాయకుడు వంటి విగ్రహాలు పెడితే, ఆ పెట్టిన వాడిని వదిలేసి సాయి బాబాను దూషించడం ఎంతవరకూ సమంజసం ... అలా చేయమని సాయి బాబా ఎన్నడూ చెప్పలేదే ... మరి సాయి బాబాను ఎందుకు నిందిస్తున్నారో వాళ్ళకే తెలియాలి ...
సాయి బాబా గురించి దుష్ప్రచారం చేసి, కొన్ని అర్థం పర్థం లేని మాటలు అంటేనే మన భక్తి విశ్వాసాలు సడలిపోతే ఇక సాయి బాబాకు భక్తులం ఎలా కాగలం ... ఆలోచించండి

... పైగా వాళ్ళు చెప్పేవాటిలో వాస్తవం లేదు అని తేలికగా అర్ధమవుతుంది, వాళ్ళు సాయి బాబా గురించి ఏమాత్రమూ తెలుసుకుని ఉండరు, తెలుసుకోవాలనే ఆసక్తీ ఉండదు, చెప్పినా వినే ఓపికా ఉండదు, విన్నా ఏవీ నమ్మరు, కేవలం సాయి బాబా అంటే ద్వేషంతో అలా వారికి తోచినవి రాస్తుంటారు, వారితో వాదించడం వ్యర్ధం, మాటలతోనే ఎవరినీ మారారు, అలానే వారి మాటలూ మనల్ని మార్చలేవు ... మన మాటలతోనూ వారు మారరు ... మరి ఇదంతా ఎందుకు దండగ అనిపించవచ్చు ... నిజమే ... కొందరు సాయి భక్తులు వీళ్ళ రాతలను నమ్మి, వాళ్ళు చేస్తున్నది తప్పేమో అని కామెంట్స్ లో చెప్పడం గమనించాను ... అలాంటి వారెవరైనా ఉంటే ఒకసారి దీనిని కూడా పరిశీలించి, అప్పుడు ఏ నిర్ణయమైన తీసుకుంటారనే ఆశతో ఇది రాస్తున్నాను ... ఇలా రాయిస్తున్నది కూడా సాయి బాబానే అని నా నమ్మకం ... తన వాడ్ని ఎంత దూరంలో ఉన్నా పిచ్చుక కాలికి దారం కట్టి లాగినట్లు తన దగ్గరకు తెచ్చుకుంటాడు కదా సాయి ...

సద్గురువును ఆశ్రయించినప్పుడు ఎన్నో అవరోధాలు వస్తుంటాయి, ఇంద్రియ చపలత్వం, దుష్ప్రచారాలు సర్వ సాధారణం, ఒక రాయి శిల్పంగా రూపొందాలంటే ఎన్నో ఉలి దెబ్బలు భరించాలి, అలాంటిది సద్గురు అనుగ్రహం పొందాలంటే ఎంతటి క్లిష్ట పరిస్థితులనైన సద్గ్రంధ పారాయణలతోనూ, నామస్మరణతోనూ, అనన్య చింతన తోనూ, సత్సంగంతోనూ, భజన సంకీర్తనలతోనూ సంతోషంగా అధిగమించాలి ...

ఇవి నా పరిమితి మేరకు నేను ఇవ్వగలిగిన వివరణ మాత్రమే ...... సాయి సంకల్ప

సర్వేజనా సుజనోభవంతు
సర్వే సుజనా సుఖినోభవంతు.